క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

మార్కాపురం టౌన్: మార్కాపురం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు శుక్రవారం తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలను 99592 25699కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

అంగన్‌వాడీల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుల్లలచెరువు: మండలంలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో పద్మావతి కోరారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యకర్త పోస్టుకు ఎర్రపాలెం (బీసీ–డి), ఆయా పోస్టులకు సిద్ధనపాలెం(ఒసి), రెంటపల్లి–2 (ఒసి), ఎర్రపాలెం(ఒసి)లు, అర్హులైన వారు తగిన పత్రాలతో ఈ నెల 27వ తేదీలోపు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.

ఐసీడీఎస్‌లో ఖాళీల భర్తీకి చర్యలు

మార్కాపురం: మార్కాపురం స్త్రీ శిశు సంక్షేమశాఖ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సీడీపీఓ సుశీల శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసేవారు సంబంధిత గ్రామ, వార్డు పరిధిలో నివాసం కలిగి వుండాలని తెలిపారు. మార్కాపురం మున్సిపల్ పరిధిలోని సపోటా వీధిలో ఆయా(ఎస్టీ), తోట వారి బజారులో ఆయా (బీసీ బీ), భగత్‌సింగ్ కాలనీలో ఆయా పోస్టు(బీసీ బీ), కొండేపల్లిలో ఆయా(ఓసీ), వేములకోట 2లో ఆయా(బీసీ ఏ)కు కేటాయించినట్లు వివరించారు. ఈ నెల 19 నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

■ కురిచేడు: ఐసీడీఎస్ దర్శి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త, హెల్పర్ పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైనట్లు సీడీపీఓ సీహెచ్ భారతి తెలిపారు. దొనకొండ మండలం రుద్రసముద్రంలోని 1వ కేంద్రంలో అంగన్‌వాడీ హెల్పర్, ఎస్సీ రిజర్వేషన్, 2వ కేంద్రంలో అంగన్‌వాడీ హెల్పర్ బీసీ–డి రిజర్వేషన్ ఖాళీలు ఉన్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కురిచేడు ఎస్‌ఎస్‌పీ కాలనీలోని కేంద్రంలో అంగన్‌వాడీ వర్కరు, ఓసీ రిజర్వేషన్, ఆవులమంద పంచాయతీలోని రామాంజనేయకాలనీలో అంగన్‌వాడీ హెల్పర్ ,ఎస్టీ రిజర్వేషన్, ముష్టగంగవరం కేంద్రంలో హెల్పర్, ఓసి రిజర్వేషన్‌కు ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. అర్హత ఉన్న వారు ఈ నెల 27వ తేదీ లోపల ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం దర్శిలో తమ దరఖాస్తులు అందజేయాలని ఆమె కోరారు.

జీవనోపాధి మెరుగుదలకు రుణాలు



రుణ మంజూరు పత్రాలు అందుకుంటున్న లబ్ధిదారులు

మార్కాపురం రూరల్: మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను ఉపయోగించుకోవాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ సూచించారు. శుక్రవారం మార్కాపురం పట్టణ, రూరల్ పరిధిలోని లబ్ధిదారులకు పీఎంఈజీపీ పథకం కింద మంజూరైన రుణాలను లబ్ధిదారులకు లీడ్ బ్యాంకు మేనేజర్ అబ్దుల్ రహీమ్ ద్వారా అందజేశారు. ఈ రుణాల్లో 35 శాతం సబ్సిడీ, 10 శాతం సభ్యుల వాటా ఉంటుందని, మిగిలింది బ్యాంకు ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఏపీజీబీ, కెనరా బ్యాంకు సిబ్బంది తోపాటు వైఎస్సార్ క్రాంతి పథం డీపీఎం సుబ్బారావు, మార్కాపురం, తర్లుపాడు ఏపీఎంలు రమేష్‌బాబు, పిచ్చయ్య, సీసీలు స్వామి, సాయిలు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

త్రివిక్రం శ్రీనివాస్‌పై ధ్వజం

ఒంగోలు టౌన్: మతోన్మాద, పెట్టుబడిదారుల కాపలా కుక్కగా వ్యవహరిస్తున్న సినిమా దర్శకుడు త్రివిక్రం శ్రీనివాస్ చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం తీవ్రంగా మండిపడ్డారు.

ప్రపంచంలోని కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసిన మహానుభావులు కారల్ మార్క్స్, లెనిన్ పేర్లను గుంటూరు కారం సినిమాలో విలన్లకు పెట్టడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఆ సినిమా దర్శకుడు తివిక్రం చిత్రపటాన్ని ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం దగ్ధం చేశారు. రఘురాం మాట్లాడుతూ అన్ని విలువలను విడిచిపెట్టిన త్రివిక్రమ్ డబ్బు సంపాదనే ధ్యేయంగా చరిత్ర గతిని మార్చిన మహనీయులను అవమానించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. విలన్లకు పెట్టిన మార్క్స్, లెనిన్ పేర్లను వెంటనే తొలగించాలని, లేకపోతే ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య కోరారు. గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లను మార్చకపోతే న్యాయస్థానాన్ని సంప్రదించాల్సి వస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు హెచ్చరించారు. మార్క్స్, లెనిన్‌లు నిన్న, నేడు, రేపు కూడా మానవ జాతికి స్ఫూర్తినిస్తూనే ఉంటారని, అలాంటి మహనీయులపై బురదజల్లే కుట్రలకు పాల్పడడాన్ని ప్రజలు గుణపాఠం చెబుతారని చెప్పారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నగర నాయకులు జి.రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరాస్వామి, విజయ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దర్శి: ర్యాలీ ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి



వాహనాలను ప్రారంభిస్తున్న వై.పాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్



కంభం: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దేశం గర్వించేలా జగనన్న నిర్ణయం



పొదిలి నుంచి విజయవాడకు తరలి వెళ్తున్న నాయకులు



కొనకనమిట్ల నుంచి..

- అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు భారీగా తరలిన వైఎస్సార్ సీపీ నేతలు
- దర్శి నియోజకవర్గం నుంచి బస్సులు, వందలాది కార్లలో తరలిన నేతలు
- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఇన్‌చార్జి డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

దర్శి: దేశం గర్వించేలా విజయవాడ నడిబొడ్డులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి బస్సులు, సుమారు 100పైగా కార్లలో విజయవాడకు 2 వేల మందికి పైగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం దేశప్రజలు గర్వించేలా ఉంటే ఒక్క టీడీపీ నేతలకు మాత్రం మింగుడు పడటం లేదని మండిపడ్డారు. దళితులంతా తలెత్తుకుని గర్వించేలా బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు జరిగిందన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధన ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో దళిత సోదరులందరూ ఏకమై 175కు 175 సీట్లు గెలిపించి అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, ఎంపీపీ సుధాఅచ్చయ్య, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, పోశం మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీరెడ్డి, సాగర్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మాజీ మండల కన్వీనర్‌లు కాకర్ల కృష్ణారెడ్డి, సూదిదేవర అంజయ్య, నాయకులు మజ్నువలి, భాస్కర్, రాజశేఖరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన నాయకులు

పొదిలి రూరల్: విజయవాడలోని స్వరాజ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ సభకు మార్కాపురం నియోజకవర్గంలోని 4 మండలాల నుంచి వందలాదిగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో పొదిలిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలివెళ్లారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, నూర్జహాన్‌బేగం, గుంటూరి నాగిరెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, పులిగొర్ల శ్రీనివాసులు, మందలపు శ్రీనివాసులురెడ్డి గూడూరి వినోద్ తదితరులు ఉన్నారు.

■ కొనకనమిట్ల: అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభకు జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ పర్యవేక్షణలో ఎస్సీలు, వైఎస్సార్ సీపీ శ్రేణులు 3 బస్సుల్లో విజయవాడకు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు జెండా ఊపి బస్సులను తరలించారు.

చైతన్య మూర్తి అంబేడ్కర్

మార్కాపురం: రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చైతన్య మూర్తి అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ అన్నారు. విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహం దేశానికే తలమానికంగా నిలిచిందని నేతలు పేర్కొన్నారు. మార్కాపురం నుంచి వెళ్తున్న వాహన శ్రేణికి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 81 అడుగుల వేదికపై 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితుల ఆత్మగౌరవానికి సీఎం వైఎస్ జగన్ వారధిలా నిలిచారని కొనియాడారు. విజయవాడకు తరలివెళ్లిన వారిలో వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు హర్షిత, ఉత్తమ్‌కుమార్, రోజ్ లిడియా, సతీష్, చెన్నకేశవులు ఉన్నారు. మున్సిపల్ కార్యాలయం, కోర్టు సెంటరులో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ బుశ్శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి మొత్తం 50 వాహనాల్లో నాయకులు విజయవాడకు వెళ్లారు. వీరందరూ తాడేపల్లి నుంచి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో విగ్రహావిష్కరణ వేడుకల్లో పాల్గొన్నారు.

తాటిపర్తి ఆధ్వర్యంలో..

యర్రగొండపాలెం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాసంకల్ప ఆవిష్కరణకు శుక్రవారం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు విజయవాడకు తరలి వెళ్లారు. మండలానికి 4 వాహనాలు చొప్పున 5 మండలాల నుంచి దాదాపు 1200 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఆయా ప్రాంతాల నుంచి త్రిపురాంతకం చేరారు. అక్కడ వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాహనాలను ఆయన పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆయా వాహనాల్లో ఉన్న కార్యకర్తలు ఇబ్బందులు పడకుండా టిఫిన్, భోజనాలు, నీటి వసతి కల్పించారు. త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీలు యేర్వ చలమారెడ్డి, చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు సింగారెడ్డి పోలిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్లు చల్లా ఎల్లారెడ్డి, సయ్యద్ జబీవుల్లా, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, నాయకురాళ్లు ఆర్.అరుణాబాయి, పొన్నం వెంకటలక్ష్మి, పల్లె సరళకుమారి, కోటేశ్వరమ్మ, డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

■ ముండ్లమూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలు కన్న సమసమాజ స్థాపన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడ సభకు మండలం నుంచి తరలి వెళ్తున్న బస్సులను శంకరాపురం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. నియోజకవర్గం నుంచి తరలిన నాయకులకు శంకరాపురంలో భోజన ఏర్పాట్లు చేశారు. జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మనాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్‌లు సూదిదేవర అంజయ్య, కాకర్ల కృష్ణారెడ్డి, దర్శి ఎంపీపీ సుధాఅచ్చయ్య, తాళ్లూరు మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, నాయకులు మేకల వెంకటేశ్వరెడ్డి, మేడగం వెంకటరమణారెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, గొంది వెంకటప్పారెడ్డి, కప్పరపు శ్రీనివాసరెడ్డి, గణమాల పిచ్చయ్య, ఎరబోలు శ్రీనివాసరెడ్డి, మందలపు అశోక్, సద్ది పుల్లారెడ్డి, కేవీ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శాంతకుమార్ పాల్గొన్నారు.

■ పెద్దదోర్నాల: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలి వెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి భారీగా విజయవాడకు తరలివెళ్లారు. మండల సచివాలయ అధ్యక్షుడు గుండారెడ్డి రమణారెడ్డి, జిల్లా మహిళా విభాగం సెక్రటరీ రోజ్‌మేరి, శీలం అబ్రహం, పిచ్చయ్య, రాములనాయక్ ఉన్నారు. ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఎంఈఓ మస్తాన్‌నాయక్, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, కార్యదర్శి మోహనరావు, దర్శనం పోలయ్య, ఆశీర్వాదం పాల్గొన్నారు.

■ దొనకొండ: విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠకు, సామాజిక సమతా సంకల్ప సభకు దొనకొండ నుంచి సుమారు 300 మంది శుక్రవారం బయల్దేరి వెళ్లారు. తొలుత ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు వెళ్తున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

■ కురిచేడు: సామాజిక సమతా సంకల్ప సభకు మండలం నుంచి నాలుగు బస్సుల్లో కార్యకర్తలు బయల్దేరారు. వాటిని జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు బయల్దేరి వెళ్లారు. నాయకులు నుసుం ప్రతాపరెడ్డి, గోగులమూడి లింగారెడ్డి, ఎస్వీ నాగిరెడ్డి, తెల్లమేకల వెంకటేశ్వర్లు, ఆసుపల్లి చెన్నారెడ్డి, దాసరి రమేష్, గూడూరి ఏసురత్నం, ముక్తిపూడి మంగరాజు, మార్నెళ్ల రామాంజి, వడ్డె రమేష్ పాల్గొన్నారు.

■ కొమరోలు: విజయవాడలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారీ విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. బస్సులు ఏర్పాటు చేసుకుని మరీ కార్యకర్తలు తరలి వెళ్లారు. కొమరోలులో జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మార్కాపురం నుంచి విజయవాడకు వెళ్తున్న కౌన్సిలర్లు, నాయకులు



అర్ధవీడు: విజయవాడకు బయల్దేరుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెద్దదోర్నాల: విజయవాడ తరలి వెళ్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

■ తర్లుపాడు: విజయవాడలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభకు తర్లుపాడు మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బస్సుల్లో తరలివెళ్లారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మురారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

■ కంభం: విజయవాడ అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవానికి కంభం, అర్ధవీడు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. స్థానిక కందులాపురం కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం విజయవాడకు బయల్దేరి వెళ్లారు. కంభం, అర్ధవీడు మండలాల వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు గొంగటి చెన్నారెడ్డి, చేగిరెడ్డి పోతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు డిష్ మున్నా, కృష్ణారెడ్డి, అర్ధవీడు మాజీ ఎంపీపీ నన్నెబోయిన రవికుమార్, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం పాల్గొన్నారు.



తర్లుపాడులో జెండా ఊపి బస్సులు ప్రారంభిస్తున్న నాయకులు



దొనకొండ నుంచి బయల్దేరిన నాయకులు



కొమరోలు: ర్యాలీ ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు



ముండ్లమూరు నుంచి తరలుతున్న మహిళలు, అభిమానులు

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశం



స్థలాన్ని పరిశీలిస్తున్న వై.పాలెం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని శివసదనం అతిథి గృహంలో శనివారం వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డు నుంచి నటరాజ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నటరాజ్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం శివసదనంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు.

రేపు వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

పెద్దారవీడు: మండలం పరిధిలోని హనుమాన్ జంక్షన్ కుంటలో ఆదివారం ఉదయం గంట 9.30 గంటలకు వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించేందుకు స్థలాన్ని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు మండల నాయకులు శుక్రవారం పరిశీలించారు. బోడిరెడ్డిపల్లె నుంచి భారీగా బైక్ ర్యాలీతో బయల్దేరి కుంటలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం గొర్రెల సంత సమీపంలో కార్యకర్తల సమావేశంలో పార్టీ బలోపేతం గురించి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడతారని నాయకులు తెలిపారు. చంద్రశేఖర్ వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురయ్య, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, సర్పంచ్ జిల్లెల మల్లేశ్వరి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య యాదవ్ ఉన్నారు.

కేంద్ర పథకాలు ప్రతి గడపకూ చేరాలి



కొండాయపాలెంలో మాట్లాడుతున్న ఈవోఆర్డీ కృష్ణ

పొదిలి రూరల్: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలని ఈవోఆర్డీ కృష్ణ అన్నారు. శుక్రవారం పొదిలి మండలంలోని మూగచింతల, కొండాయపాలెం పంచాయతీల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులగణన సర్వే ప్రారంభం



మార్కాపురం 16వ వార్డులో కులగణన చేస్తున్న సిబ్బంది

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంతోపాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం నుంచి కులగణన కార్యక్రమం ప్రారంభమైంది. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. మున్సిపాలిటీలో కమిషనర్ రవీంద్ర, గ్రామాల్లో ఎంపీడీఓ చందన ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వేలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని సూచించారు. సర్వే సిబ్బందికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సర్వే సిబ్బంది ఇంటికి వెళ్లినప్పుడు యాప్‌లో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు.

కులగణనను పారదర్శకంగా చేయాలి

బేస్తవారిపేట: కులగణన సర్వేను పారదర్శకంగా చేయాలని ఎంపీడీఓ పార్వతి అన్నారు. శుక్రవారం బేస్తవారిపేట సచివాలయ–2 పరిధిలో జరుగుతున్న కులగణన సర్వేను ఆమె తనిఖీ చేశారు. వలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కుటుంబ యజమాని చెప్పిన వివరాలను నమోదు చేయాలన్నారు. కుల నమోదు తగు జాగ్రత చర్యలు తీసుకోవాలని కోరారు.

■ యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన నమోదు కార్యక్రమం నియోజకవర్గంలో శుక్రవారం ప్రారంభమైంది. వలంటీర్లు తమ పరిధిలోని గృహాల వద్దకు వెళ్లి కులగణన నమోదు చేస్తున్నారు. ఉదయం మార్కాపురం డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ఈ సర్వేను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని, వలంటీర్లకు సహకరించాలని డీఎల్‌డీవో కోరారు.

డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడిగించాలి

గిద్దలూరు రూరల్: డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడగించాలని బీజేపీ నాయకులు రైల్వే ఎస్‌డీజీఎం అరవింద్ మల్కేడేను శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. డబ్లింగ్ రైల్వే పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు సమస్యను వివరించారు. తెనాలి నుంచి మార్కాపురం, కర్నూల్ నుంచి నంద్యాల, కడప నుంచి నంద్యాల వరకు కొనసాగుతున్న డెమో రైళ్లను గిద్దలూరు వరకు పొడిగించాలని వారు కోరారు. బీజేపీ నాయకులు డాక్టర్ జేవీ నారాయణ, రామాంజనేయులు, కాసులు, ఉదయ్‌శంకర్ ఉన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి

కొనకనమిట్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గనివానిపాడు గ్రామంలో సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, పశువైద్యాధికారి అమూల్య, ఈఓపీఆర్డీ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.